క్లుప్తంగా

రక్తదానం చేసి ప్రాణాలు కాపాడండి



రక్తదానం చేస్తున్న ఉద్యోగులు

కందుకూరు అర్బన్: యువత సామాజిక స్పృహ కలిగి ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేసి ప్రాణాలు కాపాడలని కందుకూరు ఏరియా ప్రభుత్వవైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ శకుంతల అన్నారు. స్థానిక ఆర్టీసీ డిపోలో శనివారం డిపో మేనేజర్ పెద్దన్న శెట్టి ఆద్వర్యంలో ఏర్పాటు రక్తదాన శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. శిబిరంలో 25 మంది ఆర్టీసీ ఉద్యోగులు రక్తదానం చేశారు. డాక్టర్ షాజుద్దిన్, బ్లండ్ బ్యాంకు టెక్నీషియన్ రామారావు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో కూడిన ఆహారం తీసుకోవాలి

సీఎస్‌పురం(పీసీపల్లి): గర్భిణులు, బాలింతలు చిరుధాన్యాలతో కూడిన ఆహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పార్వతి అన్నారు. మండల పరిధిలోని వడ్డెపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణ పక్వాడ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. రాగులు, సజ్జలు, తదితర చిరుధాన్యాలతో కూడిన ఆహారం తీసుకోవాలని సూచించారు.

వైభవంగా రథోత్సవం

హనుమంతునిపాడు: మండల పరిధిలోని వెంగపల్లిలో సీతారాముల కళ్యాణ మహోత్సవంలో భాగంగా శనివారం రథోత్సవం వైభవంగా సాగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రథోత్సవాన్ని తిలకించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

వైద్య ఖర్చులకు ఆర్థికసాయం

పామూరు: వెలిగండ్ల మండలం జగన్నరసయ్య గ్రామానికి చెందిన మస్తాన్ కుమారుడు ఖాదర్ బాషా కొంతకాలంగా గుండె సంబంధ వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ సందర్భంగా శనివారం ఖాదర్‌బాషా వైద్యఖర్చుల నిమిత్తం వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ షేక్ ఖాదర్‌బాషా రూ.53 వేల ఆర్థికసాయాన్ని ఖాదర్‌బాషా తండ్రి మస్తాన్‌కు అందజేశారు.

62 మందికి వైద్య పరీక్షలు

హనుమంతునిపాడు: ఇంటింటికీ ఫ్యామిలీ డాక్టర్ వైద్య సేవల కార్యక్రమంలో భాగంగా శనివారం తిమ్మారెడ్డిపల్లిలో నిర్వహించిన వైద్య శిబిరంలో 62 మందికి వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రతాపురెడ్డి, వైద్య సిబ్బంది, 104 వాహన వైద్య సిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

లింగసముద్రం: అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు ఎస్సై ఆవుల వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలోని పెదపవని ఉప్పుటేరు నుంచి శనివారం తెల్లవారుజామున ఇసుక తరలిస్తున్నట్లు సమాచారం తెలియడంతో సిబ్బందితో వెళ్లి దాడి చేసి కొండాపురం మండలం భీమవరప్పాడుకు చెందిన ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు చెప్పారు. ట్రాక్టర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించి ట్రాక్టర్, డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

200 రోజులు పని కల్పించాలి

కొండపి: మండలంలో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు ఏడాదికి 200 రోజులు పనికల్పించాలని వ్యవసాయ కార్యదర్శి సంఘం జిల్లా నాయకులు కేజీ మస్తాన్ కోరారు. శనివారం కొండపిలో ఉపాధి కూలీలతో మాట్లాడారు. బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం నిధులు తగ్గించి నిర్వీర్యం చేసే చర్యలను నిరసిస్తూ ఏప్రిల్ 5 ఛలోఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. సమ్మర్ అలవెన్స్, మేట్లకు పారితోషికం ఇవ్వాలని, ఉపాధి హామీని పట్టణాలకు కూడా విస్తరించాలని కోరారు. వై. నారాయణమ్మ, బి. సుజాత, వెంకటరమణమ్మ, జాలమ్మ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు

గుడ్లూరు: మోటారు సైకిల్‌ను గేదె ఢీ కొనడంతో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన గుడ్లూరు-తెట్టు ప్రధాన రహదారిలో చెమిడిదిపాడు బస్టాండ్ వద్ద శనివారం రాత్రి జరిగింది. వివరాలు ప్రకారం కావలికి చెందిన రామక్రిష్ణంరాజు అనే యువకుడు గుడ్లూరులో ఆర్‌ఎంపీగా క్లీనిక్ నిర్వహిస్తున్నాడు. శనివారం రాత్రి విధులు ముగించుకొని తన బైక్‌పై కావలికి వెళుతుండగా గేదె ఒక్కసారిగా రోడ్డుపైకి వచ్చి బైక్‌ను ఢీ కొట్టింది. దీంతో రోడ్డుపై పడ్డ రామక్రిష్ణంరాజుకు తీవ్ర గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న 108 సిబ్బంది సంఘటనా స్థలం వద్దకు చేరుకొని క్షతగాత్రుడిని 108లో కావలిలోని ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు.

మూడు వాహనాలు సీజ్

టంగుటూరు (సింగరాయకొండ): మండలంలోని కొణిజేడు కొండ పరిసర ప్రాంతాల్లో అక్రమంగా గ్రావెల్ రవాణా జరుగుతున్న ముందస్తు సమాచారం అందింది. దీంతో శనివారం తహసీల్దార్ చిరంజీవి తన సిబ్బందితో దాడులు జరిపారు. జేసీబీ, టిప్పర్, ఒక ట్రాక్టరు స్వాదీనం చేసుకున్నారు. వీటిని స్థానిక పోలీసులకు అప్పగించామని మైనింగ్ వారికి కూడా సమాచారమిచ్చామన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేయాలని పోలీసు శాఖను ఆదేశించినట్లు తహసీల్దార్ చిరంజీవి వివరించారు.

పది పరీక్షలకు పక్కా ఏర్పాట్లు

- నియోజకవర్గంలో 23 పరీక్ష కేంద్రాలు
- హాజరు కానున్న 3,430 మంది విద్యార్థులు
- పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్న అధికార గణం



కనిగిరిలోని పరీక్ష కేంద్రం

కనిగిరి రూరల్: పదో తరగతి పరీక్షలు ఈ నెల 3 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నారు. పరీక్ష కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు ఉండేలా విద్యా శాఖ అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో 23 కేంద్రాల్లో 3,430 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు అధికారులు తెలిపారు. ఒక్కో పరీక్ష కేంద్రంలో చీఫ్ సూపరిండెంట్ అధికారి, ఒక డిపార్ట్‌మెంట్ అధికారితో పాటు, సుమారు 20 మంది వరకు ఇన్విజిలేటర్లు విధుల్లో పాల్గొంటారు.

పరీక్షా కేంద్రాలు ఇవే..

నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో 23 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. కనిగిరి పట్టణంలో 6, రూరల్‌లో 2, పామూరులో 5, వెలిగండ్ల 3, పీసీపల్లిలో 3, హెచ్‌ఎం పాడులో 2, సీఎస్‌పురంలో 2, కేంద్రాల్లో పరీక్షలు జరగనున్నాయి. అందులో కనిగిరి పట్టణ పరిధిలో కనిగిరి బాలికోన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆల్ఫా స్కూల్, శ్రీ చైతన్య స్కూల్, సెయింట్ జోసఫ్ కాన్వెంట్ పరీక్షా కేంద్రాలు కాగా, మండలంలోని కంచర్లవారిపల్లి ఉన్నత పాఠశాలలో ఏ, బీ రెండు పరీక్షా కేంద్రాలున్నాయి. అలాగే హనుమంతునిపాడు మండలంలోని మొహ్మదాపురం ఉన్నత పాఠశాల, హెచ్‌ఎం పాడు ఉన్నతపాఠశాల, సీఎస్‌పురం మండలంలోని సీఎస్‌పురం ఉన్నత పాఠశాల, రత్నం హైస్కూల్, పీసీపల్లి మండలంలోని పీసీపల్లి హైస్కూల్, కేజీబీవీ స్కూల్, జూనియర్ కళాశాల, వెలిగండ్ల మండలంలోని కేజీబీవీ స్కూల్, వెలిగండ్ల హైస్కూల్‌లు పరీక్ష కేంద్రాలుగా ఉన్నాయి. పామూరు మండలంలోని పామూరు ప్రభుత్వ హైస్కూల్, వివేకా హైస్కూల్, శ్రీ చైతన్య స్కూల్, ఇటీఎస్, ఎల్ పామూరు కళాశాలలో, జెడ్పీ హెచ్‌ఎస్ బొట్లగూడురూ పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు.

పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

గుడ్లూరు: పదో తరగతి పరీక్షలకు రెండు కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈఓ చంద్రమౌళీశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం 330 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారన్నారు. వారిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 155 మంది విద్యార్థులు, చైతన్య పాఠశాలలో 175 మంది విద్యార్థులకు గదులు కేటాయించినట్లు తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పరీక్షల చీఫ్‌గా జాన్, డిపార్టుమెంట్ ఆఫీసర్‌గా టీపీ.మాలకొండయ్య, చైతన్య పాఠశాలలో చీఫ్‌గా కె.వెంకటేశ్వర్లు, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్‌గా సుధాకర్‌లను నియమించినట్లు తెలిపారు. రెండు కేంద్రాలకు 19 మంది ఇన్విజిలేటర్లను నియమించామన్నారు. ఎలాంటి మాస్ కాపీయింగ్‌కు అవకాశం లేకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు.

పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నాం



పదో తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేశాం. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు, వసతులు కల్పిస్తున్నాం. వైద్య, ఆరోగ్య సిబ్బందిని అందుబాటులో ఉంచుతాం. కేంద్రాల వద్ద 144 సెక్షన్ షమల్లో ఉంటుంటుంది. కేంద్రాల వద్ద జెరాక్స్ సెంటర్లు పరీక్ష సమయాల్లో ఉండకూడదు.

– జె.ప్రసాదరావు, ఎంఈఓ

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ



మర్రిపూడిలో సామగ్రి అందజేస్తున్న దాత సుబ్బయ్య



వెలిగండ్లలో పరీక్షా సామగ్రి పంపిణీ చేస్తున్న దాతలు

మర్రిపూడి: స్థానిక గార్లపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 వతరగతి చదువుతున్న విద్యార్థులకు పునుగోడు శివాలయ పూజారి నుదురుపాటి సుబ్బయ్య రూ. 10వేలు విలువచేసే పెన్నులు, ప్యాడ్‌లు, జామెంట్రీ బాక్స్‌లను శనివారం పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయురాలు చలువాది పద్మావతి మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న 42 మంది విద్యార్థులకు పరీక్ష మెటీరియల్ అందజేయడం అభినందనీయమన్నారు. ఉపాధ్యాయులు పూజల రమణయ్య, శ్రీరాం మురళి, పి. నాగేశ్వరరావు, ఎస్‌కే గౌస్ బాషా, ఎస్‌వీఎల్ నారాయణ, మాధురి, అలీ పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: పదో తరగతి విద్యార్థులకు డాక్టర్ పెరుగు మురళీకృష్ణా ఆర్థిక సాయంతో పరీక్షా సామగ్రిని శనివారం పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల కస్తూర్బా పాఠశాలకు చెందిన సుమారు 300 మంది విద్యార్థులకు అందజేశారు.

లింగసముద్రం: స్థానిక కమ్మిశెట్టి రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు కాకుటూరుకు చెందిన పొడపాటి సుధాకర్ ప్యాడ్‌లు, పెన్నులు అందజేశారు. విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేసిన సుధాకర్‌ను హెచ్‌ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.

వెలిగండ్ల: కస్తూరిబా పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేయడం అభినందనీయమని కేజీబీవీ ప్రత్యేకాధికారి కొండమ్మ అన్నారు. వెలిగండ్ల మండలం పి.నాగులవరం గ్రామానికి చెందిన దమ్ము కేశవులు, దమ్ము వెంకటేశ్, కె.శ్యామ్‌లు ఆంధ్రప్రజా సమితి ఆర్గనైజేషన్ స్థాపించారు. ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని వెలిగండ్ల, కనిగిరి, పామూరు, సీఎస్ పురం, పీసీపల్లి, హనుమంతునిపాడు మండలాల్లో ఉన్న కస్తూరిబా పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న 200 మంది విద్యార్థులకు సామగ్రి అందజేశారు. పాఠశాలల ప్రత్యేకాధికారులు దాతలు దమ్ము కేశవులు, దమ్ము వెంకటేశ్, కె.శ్యామ్‌లను అభినందించారు.

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల అందజేత



సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు అందజేస్తున్న నేతలు

పామూరు: మండలంలోని బొట్లగూడూరు పంచాయతీ కమ్మవారిపాలెంకు చెందిన మేళంగి సాల్మన్‌తో పాటు పలు గ్రామాలకు చెందిన వారికి శనివారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో రూ.1.42 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదల ఆరోగ్యానికి భరోసానిస్తోందన్నారు. వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు యాదాల సాయికిరణ్, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, ఎంపీటీసీ పోలినేని శ్రీనివాసులు, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, జొన్నలగడ్డ గోవిందయ్య, మలినేని నారాయణ, బంకా యేబు పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహభావం పెంపు



బహుమతులు అందజేస్తున్న కదిరి బ్రదర్స్

సీఎస్‌పురం(పీసీపల్లి): క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని వైఎస్సార్ సీపీ నాయకులు కదిరి ప్రకాష్‌రావు, కదిరి పార్థసారధి అన్నారు. శ్రీరామనవమిని పురస్కరించుకొని మండలంలోని ఆర్‌సీసీ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో పామూరు, ఆనికాలయపల్లి, సీఎస్‌పురం అయ్యవారిపల్లి జట్లు వరుస బహుమతులను కైవసం చేసుకున్నాయి. విజేతలకు రూ.50,116, రూ.30,116, రూ.20,116, రూ.10,116లను మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు, మునగల వెంకటేశ్వరరెడ్డి, కదిరి రత్నం, ఇరగని చలపతిరావులు అందజేశారు. కోవిలంపాడు సర్పంచ్ షేక్ ఖాదర్ బుజ్జి, కేవీఎస్ఎల్ కళాశాల అభివృద్ధి చైర్మన్ ఇరగని చలపతిరావు, మాజీ ఎంపీటీసీ మునగల నారాయణరెడ్డి, ఉపసర్పంచ్ టి.బాబూరావు, షేక్ ఖాజావలి, షేక్ నాయబ్‌రసూల్, మునగల వెంకటేశ్వరరెడ్డి, కదిరి రత్నం, పిడుగు హరినారాయణ పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి



ముప్పాళ్లలో చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీపీఓ నారాయణరెడ్డి

పొన్నలూరు: పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా పంచాయతీ అధికారి జీవీ నారాయణరెడ్డి అన్నారు. జగనన్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా మండలంలోని ముప్పాళ్ల గ్రామాన్ని శనివారం సందర్శించి చెత్త సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. తడి, పొడి చెత్తను వేరు చేసి వర్మీ కంపోస్ట్ తయారు చేయాలన్నారు. కాఫీ విత్ క్లాప్ మిత్ర కార్యక్రమం చేపట్టి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈఓఆర్డీ నాగేశ్వరరావు, సర్పంచ్ సుబ్బమ్మ, చేవూరి పద్మనాభరెడ్డి, కూనం బ్రహ్మారెడ్డి, కుదురు బ్రహ్మారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నేటి నుంచి అంబేడ్కర్ వారోత్సవాలు

కందుకూరు అర్బన్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ 132వ జయంతి సందర్భంగా శనివారం నుంచి ఏప్రిల్ 14 వరకు అంబేద్కర్ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు కట్టా సుచరిత తెలిపారు. శనివారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏపీడీ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు గేరా చిరంజీవి, ప్రస్తుత అధ్యక్షుడు శీలం సుధీర్‌బాబు, ముప్పవరపు కిషోర్, గాండ్ల హరిప్రసాద్, బృందావనం యువత పాల్గొన్నారు.

10న బహిరంగ వేలం

కొండపి: మండలంలోని జాళ్లపాలెం గ్రామంలో వేంచేసిన పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానంలో తలనీలాలు, కొబ్బరికాయలు అమ్ముకొనుటకు ఈ నెల 10న బహిరంగ వేలం నిర్వహిస్తున్నామని.. కార్యనిర్వహణాధికారి నారాయణరెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. బహిరంగ వేలంలో పాల్గొన దలచినవారు రూ. 25000 ధరావత్తు చెల్లించాలన్నారు..

వైభవంగా పట్టాభిషేక మహోత్సవం



సింగరాయకొండ: శ్రీ రాముల వారికి పట్టాభిషేక మహోత్సవ దృశ్యం

సింగరాయకొండ: స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డు లోని శ్రీ కోదండరామస్వామి దేవస్థానంలో శనివారం శ్రీ రాములవారి పట్టాభిషేక మహోత్సవం అత్యంత కన్నుల పండుగగా జరిగింది. శుక్రవారం వసంతోత్సవం కావడంతో కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. నూతనంగా తయారు చేసిన విల్లు, బాణాన్ని రాముల వారికి అలంకరించారు. తదుపరి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

రీసర్వే వేగవంతం చేయాలి

హనుమంతునిపాడు: మండలంలో 27 రెవెన్యూ గ్రామాల్లో రీ సర్వే వేగవంతం చేయాలని తహసీల్దార్ హరిబాబు అన్నారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో వీఆర్‌ఓలు, సర్వేయర్లతో శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూముల రీ సర్వే మే లోగా పూర్తి చేయాలన్నారు. గ్రీవెన్స్ అర్జీలను పెండింగ్ లేకుండా పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. పట్టాదారు పాసుపుస్తకాలు, మ్యుటేషన్లు, ఆన్‌లైన్ అర్జీలను పెండింగ్ లేకుండా చేయాలని సూచించారు. డీటీ కిషోర్‌రెడ్డి, వీఆర్వోలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

నేలకూలిన విద్యుత్ స్తంభాలు

మర్రిపూడి: మండలంలో శనివారం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. వల్లాయపాలెం, అంకేపల్లి, కూచిపూడి, మర్రిపూడి, కాకర్ల, గంగపాలెం తదితర గ్రామాల్లో 20 విద్యుత్ స్తంభాలు కూలిపోయాయి. దీంతో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. కాకర్ల సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో విద్యుత్ నిలిచిపోయింది. మరమ్మతులు చేసి విద్యుత్ పునరుద్ధరిస్తామని ఏఈ రామకృష్ణారెడ్డి తెలిపారు.

రైల్వే అండర్‌పాస్ వద్దని ధర్నా



నిరసన తెలియచేస్తున్న సుబ్బరాయుడు సత్రం ప్రజలు

ఉలవపాడు: మండల పరిధిలోని చాకిచర్ల పరిధిలో సుబ్బరాయుడు సత్రం గ్రామానికి వెళ్లే 177 రైల్వే గేటు వద్ద అండర్‌పాస్ నిర్మించవద్దని సుబ్బరాయుడు సత్రం గ్రామస్తులు శనివారం గేటు వద్ద ధర్నా నిర్వహించారు. గేటు వద్ద అండర్‌పాస్ నిర్మించడానికి రైల్వే అధికారులు జేసీబీలతో రావడంతో గ్రామస్తులు పనులు చేయవద్దని నిలిపివేశారు. ఇక్కడ అండర్‌పాస్ నిర్మిస్తే వర్షాల సమయంలో నీరు బయటకు వెళ్లక గ్రామం మునిగిపోతుందని తెలిపారు. గ్రామానికి వెళ్లే వీలు కూడా ఉండదని తెలిపారు. నీరు బయటకు వెళ్లేలా ఏర్పాటు చేస్తామని తెలుపగా..చిన్న వాటర్ హౌస్ వల్ల ఈ సమస్య పరిష్కారం కాదని గ్రామస్తులు గేటు వద్ద కూర్చుని తమ నిరసన తెలియచేశారు. గ్రామానికి ఇబ్బంది లేకుండా ఫ్లైఓవర్ నిర్మించడానికి ఒప్పుకుంటామని, అండర్‌పాస్ నిర్మాణం వల్ల ఇబ్బందులు తప్పవని సాయంత్రం వరకూ అక్కడే నిరసన తెలిపారు. ఉన్నతాధికారులతో మాట్లాడిస్తామని రైల్వే సిబ్బంది తెలియచేశారు.

సాదాసీదాగా మండల సమావేశం



మట్లాడుతున్న ఎంపీడీఓ విజయశేఖర్

కందుకూరు రూరల్: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ ఇంటూరి సుశీల అధ్యక్షతన సాదాసీదాగా సాగింది. పలువురు ప్రజాప్రతినిధులు సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చారు. విక్కిరాలపేట ఎంపీటీసీ, రెండవ వైస్ ఎంపీపీ మాట్లాడుతూ తమ గ్రామంలో విద్యుత్ సమస్యను సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్‌కు తెలియజేస్తే పట్టించుకోవడం లేదని తెలపగా..విద్యుత్‌శాఖ ఏఈ రమేష్ బాబాబు మాట్లాడుతూ సమస్యను రాతపూర్వకంగా తెలియజేస్తే పరిష్కరిస్తామని చెప్పారు. ఎనర్జీ అసిస్టెంట్ బయోమెట్రిక్ హాజరు వేసి గ్రామంలో ఉండకుండా బయటకు వెళ్తున్నారని కోవూరు సర్పంచ్ ఆవుల మాధవరావు ఫిర్యాదు చేశారు. అలాగే కోవూరు, పందలపాడు గ్రామాలకు బస్సు సర్వీసులను నడపాలని కోరారు. గ్రామకంఠం భూములను ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జి.మేకపాడు గ్రామానికి విద్యా సంస్థల సెలవు రోజుల్లో ఆర్టీసీ బస్సును నడపడం లేదని, దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సర్పంచ్ బ్రహ్మయ్య ఫిర్యాదు చేశారు. మహదేవపురం పంచాయతీ కాకిబంగారుపాలెంలో గ్రామ సంఘం నిధులు గోల్‌మాల్ అయ్యాయని ఎంపీటీసీ ఎం ఝాన్సీ ఫిర్యాదు చేశారు. ఎంపీడీఓ విజయశేఖర్, ఏపీఎం శ్రీనివాసరావు, డీటీ రాజ్యలక్ష్మీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

మోటూరు సేవలు మరువలేనివి

పామూరు: మహిళల సమస్యలపై నిరంతరం పోరాడిన మోటూరు ఉదయం సేవలు మరువలేనివని ఐద్వా నాయకురాలు షేక్.ఖాదరున్నీసా, సీపీఎం సీనియర్ నాయకుడు ఎస్‌కే.మీరావలిలు అన్నారు. స్థానిక సుందరయ్య భవన్‌లో శనివారం మహిళా ఉద్యమనాయకురాలు మోటూరు ఉదయం 21 వ వర్ధంతి సభ ఐద్వా నాయకురాలు భానుమతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మోటూరు ఉదయం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మోటూరు ఉదయం బడుగు, బలహీన వర్గాల మహిళలకోసం తన జీవితాన్ని అంకితం చేసి ప్రజా పోరాటాల్లో చివరి శ్వాస వరకు పోరాడిందన్నారు.

తెలంగాణ సాయుధ పోరాటంలో మోటూరు పోరాటం మరువలేనిదన్నారు. కొమ్మలపాటి మాల్యాద్రి, శంకర్, షేక్.మదార్‌బీ, రమీజా, అంజలి, ఖాసీంసాహెబ్, మహదేవయ్య, సీపీఎం ఐద్వానాయకులు పాల్గొన్నారు.

స్వచ్ఛతలో భాగస్వాములవ్వండి



స్వచ్ఛత ర్యాలీలో చైర్మన్ గఫార్, కమిషనర్

కనిగిరి రూరల్: స్వచ్ఛతా సర్వేక్షన్‌లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. స్వచ్ఛతా మహోత్సవంలో భాగంగా శనివారం పట్టణంలోని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ గఫార్ మాట్లాడుతూ పరిసరా పరిశుభ్రత అందరి బాధ్యతన్నారు. కమిషనర్ డీవీఎస్ నారాయణరావు మాట్లాడుతూ ప్రజలు ఇంటి దగ్గరకు వచ్చి మున్సిపల్ కార్మికులకు తడి, పొడి, ప్రమాదకర చెత్తలను వేర్వేరు చేసి అందచేయాలన్నారు. మున్సిపల్ సిబ్బంది ప్రసాద్‌రావు, లావణ్య, పూర్ణిమా, శానటరీ ఇన్‌స్పెక్టర్ చెన్నకేశవులు, సచివాలయ శానటరీ సెక్రటరీలు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు. పట్టణంలోని వార్డుల్లో చైర్మన్ అబ్దుల్ గఫార్, కమిషనర్ డీవీఎస్ నారాయణరావులు పర్యటించారు. శనివారం 14వ వార్డులో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. లో ఓల్టేజ్ సమస్య పరిష్కారంకు విద్యుత్ అధికారులతో మాట్లాడారు. కౌన్సిలర్ దేవకి రాజేష్, మన్సూర్, శానిటరీ అధికారులు, మున్సిపల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నిరాధార ఆరోపణలు చేస్తే చట్టపరమైన చర్యలు



మాట్లాడుతున్న సర్పంచ్ తాటిపర్తి వనజ

సింగరాయకొండ: తాటిపర్తి కుటుంబాన్ని టార్గెట్ చేసి తమపై కొంతకాలంగా అవినీతి ఆరోపణలు చేస్తూ బురదజల్లే కార్యక్రమాన్ని ప్రతిపక్షాలు విధిగా పెట్టుకున్నాయని దీని వలన పంచాయతీ ఇమేజ్‌ని డ్యామేజ్ అవుతోందని సర్పంచ్ తాటిపర్తి వనజ ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం మాట్లాడుతూ తాము కోట్లాది రూపాయలు ఖర్చు చేసి ఎన్నో సేవా కార్యక్రమాలు చేశామని గుర్తు చేశారు. ఇష్టం వచ్చినట్లు ఆరోపణలు చేస్తే చట్టపరమైన చర్యలు చేపడతామని హెచ్చరించారు. తాను పంచాయతీ నిధులు 32.70 లక్షలు తన సొంత ఖాతాకు మళ్లించానని ఆరోపణలు చేస్తున్నారని వాస్తవానికి తాను ఒక్క రూపాయి కూడా డ్రా చేయలేదని వివరించారు. తాటిపర్తి చంద్రశేఖర్ రాష్ట్ర స్థాయిలో ప్రతిపక్షాలను దుయ్యబడుతుంటే అక్కడ ఎదుర్కోలేక ఈ విధంగా దొడ్డిదారిన నోరు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. గతంలో పంచాయతీలో నెలకు లక్ష రూపాయలు డీజిల్‌కు ఖర్చు అవుతుంటే ప్రస్తుతం కేవలం 40 వేల రూపాయలు మాత్రమే ఖర్చు అవుతున్నాయన్నారు. వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలు తీయడం లేదు



మాట్లాడుతున్న ఎంపీడీఓ చెంచమ్మ

ఉలవపాడు: మండలంలో అంగన్‌వాడీ కేంద్రాలు సక్రమంగా తీయడం లేదని మండల కో ఆప్షన్ సభ్యుడు ఖాదర్‌బాషా, వైస్ ఎంపీపీ రమణయ్యతో పాటు పలువురు సభ్యులు ప్రశ్నించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం జరిగిన మండల సమావేశంలో సభ్యులు పలు ప్రశ్నలు లేవనెత్తారు. కేంద్రాల్లో పిల్లలు ఉండటం లేదని, పాలు, గుడ్లు కూడా ఇవ్వడం లేదని తెలిపారు. దీనిపై అధికారులు తనిఖీలు నిర్వహించాలన్నారు. రాజుపాలెం వద్ద ఉన్న లే అవుట్ గృహ నిర్మాణాలకు వీలుగా లేదని, వారికి ప్రత్యామ్నాయం చూపాలని వైస్ ఎంపీపీ ఫజుల్ కోరారు. గృహ నిర్మాణ శాఖ ఏఈ గౌస్ సమాధానమిస్తూ ఆ లే అవుట్ వీలుగా లేదని, మ్యాపింగ్ చేయలేదని, రెవెన్యూ శాఖ సహకారంతో ప్రత్యామ్నాయం చూడాలన్నారు. ఆర్టీసీ బస్టాండ్‌ను లీజుకు ఇచ్చారా లేక ఎలా ఇచ్చారని ప్రశ్నించగా..ఉన్నతాధికారులతో మాట్లాడి తెలియజేస్తామని చెప్పారు. మామిడిలో పండు ఈగ నివారణకు చర్యలు చేపట్టాల్సి ఉన్నా, ఉద్యానవన శాఖాధికారులు పత్తా లేరని తెలిపారు. వేసవిలో బోర్ల మరమ్మతులకు రూ.3 లక్షల నిధులు కేటాయించినట్లు ఎంపీడీఓ తెలిపారు. ఎంపీపీ మస్తానమ్మ, జెడ్పీటీసీ అరుణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

1008 పొగాకు బేళ్లు కొనుగోలు

కొండపి: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో వేలం కేంద్రం అధికారి ఎస్. రామారావు నిర్వహించిన పొగాకు వేలంలో రైతులు 1008 పొగాకు బేళ్ల శనివారం అమ్ముకున్నారు. వేలం కేంద్రం పరిధిలోని చినవెంకన్నపాలెం, వెన్నూరు గ్రామాల నుంచి రైతులు 1147 పొగాకు బేళ్ల అమ్మకానికి తెచ్చుకున్నారు. వ్యాపారులు 1008 పొగాకు బేళ్ల కొనుగోలు చేసి 40 పొగాకు బేళ్లను వివిధ కారణాలతో తిరస్కరించారు.

కిలో పొగాకు అత్యధిక దర రూ.200 పలుకగా, అత్యల్పధర రూ. 185 పలికిది. సరాసరి ధర రూ. 195.52 రైతులకు దక్కింది.